విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కలెక్టర్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర - భీమవరం : రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డిని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ జెవి మురళి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అమరావతి సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డిని పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి , జాయింట్ కలెక్టర్ జేవీ మురళి మర్యాదపూర్వకంగా కలిసి చీఫ్ సెక్రటరీకి పూలబొకే అందచేశారు.

కనకరాజుకు ప్రజానాట్యమండలి అభినందనలు

విశాలాంధ్ర - కామవరపుకోట : కామవరపుకోట విశాల సహకార సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీక రించిన కళాభిమాని, మానవతావాది సాయిన రాఘవమ్మచారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సాయిన కనకరాజుకు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి సీనియర్ బుర్రకథ కళాకారులు సబ్బి కనకారావు, చింతలపూడి ఏరియా అధ్యక్షులు టీవీఎస్ రాజు అభినందనలు తెలిపారు. కనకరాజు ట్రస్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి వ్యవస్థాపకులు డాక్టర్ గరికపాటి రాజారావ్ వర్ధంతి సందర్భంగా జిల్లాలో గల పలువురు కళాకారులను ఆహ్వానించి సన్మానించారని అన్నారు. గుట్టు కళాకారులకు పెన్షన్ అందించడం కోసం తనదైన శైలిలో సహకరించారని పేద కళాకారులను ఆదుకున్నారని అన్నారు. కనకరాజు బుర్రకథ కళాకారులు వీరమల్ల సత్యనారాయణ, ఎల్ ఆర్ కృష్ణ బాబు, బి. నందకుమార్, టీవీ బ్రహ్మాచారి, ప్రజానాట్య మండలి కళాకారులు కంకిపాడు ఏసు పాదం, కంకిపాటి బుచ్చిబాబు పలువురు అభినందనలు తెలిపారు.

మానవత్వం చాటిన తాతాజి

విశాలాంధ్ర - పాలకొల్లు : పాలకొల్లు పట్టణం పెదపేటకు చెందిన కొక్కిరి రాజకుమార్ ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహన ప్రమాదానికి గురయ్యాడు. కాలు ఎముక విరిగిపోవడం వలన మేజర్ సర్జరీ చెయ్యాలని, ఈ సర్జరీకి సుమారు రూ.1లక్ష ఖర్చవుతుందని డాక్టర్లు తెలిపారు. ఆరోగ్యశ్రీలో చికిత్స చేయించాలంటే ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు లలో పేరు తప్పుగా పడ్డ కారణాన చికిత్సకు ఆరోగ్యశ్రీ వర్తించలేదు. దీంతో దిక్కు తోచని స్థితిలో బాధిత కుటుంబం ఉంది. గత్యంతరం లేని పరిస్థితుల్లో ఇంట్లోనే పేషెంట్ ను పెట్టుకున్నారు. తమ దయనీయ స్థితిని బాధితుడి తల్లిదండ్రులు వైసీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజికి తెలియజేశారు. గుండె చలించిపోయిన యడ్ల తాతాజీ మానవతా దృక్పథంతో అప్పటికప్పుడే సంబంధిత డాక్టర్లతో మాట్లాడారు. బాధితుడి తల్లిదండ్రులు సహాయం చేయమని కోరిన 24 గంటల లోపే ఆసుపత్రిలో జాయిన్ చేసారు. తాతాజి అన్నట్టుగానే నోటరీ చేయించి ఆరోగ్యశ్రీ కు అవసరమైన రికార్డు తయారు చేసి డాక్టర్లతో మాట్లాడారు. యుద్ధ ప్రాతిపదికన సర్జరీకి సిద్ధం చేసారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు యడ్ల తాతాజికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పంబా సునీల్, చోడగిరి బాలాజీ, చెన్ను విజయ్, గంటా నరేష్, పెచ్చెట్టి కృష్ణాజి, పాలపర్తి కృపనాథ్, వాకాడ అశోక్ వర్మ, పిల్లా అప్పాజి పాల్గొన్నారు.

విద్యార్థులు సామాజిక బాధ్యత కలిగి ఉండాలి

విశాలాంధ్ర - ఆగిరిపల్లి : స్థానిక ఎన్. ఆర్. ఐ ఇంజనీరింగ్ కళాశాల, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం విద్యార్థిని, విద్యార్థులు, విద్యా తో పాటు, సామాజిక బాధ్యత కూడా ఉండాలని, మనతో పాటు అపదలో ఉన్న మన తోటి విద్యార్థులకు తోడ్పటు అందించాలనే తపనతో, హెల్పింగ్ హాండ్స్" అనే సంస్థని ఎంతో ఘనంగా ప్రారంభించారు, ఈ ప్రోగ్రామ్ ముఖ్య అతిథులుగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగ అధిపతి డాక్టర్ ఎం. చైతన్య కిషోర్ రెడ్డి పాల్గొని లోగో ఆవిష్కరించారు. డాక్టర్ షేక్ మెహబూబ్ బాషా, అసిస్టెంట్ ప్రొఫెసర్లు నాగరాజు, రవికిరణ్, కిరణ్ బాబు, నరశింహరావు, శీనువాసరావు ఎవి ఆవిష్కరించారు. హెల్పింగ్ హాండ్స్ సంస్థ అధ్యక్షులుగా అడ్డగిరి దేవి ప్రియ, ఉపాధ్యక్షులుగా సజ్జా శీమంతు, ప్రధాన కార్యదర్శి గా దివి యోషిత, కార్యనిర్వాహక కార్యదర్శిగా బేబీ రమ్య, కోశాధికారిగా గుడివాడ పల్లవి , కార్యవర్గ సభ్యునిగా గోపాలకృష్ణ ని ప్రకటించారు. వాలంటీర్ల గా ఎనిమిది మంది విద్యార్థిని, విద్యార్థులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,నాన్ టిచింగ్ స్టాఫ్ ఇతరులు పాల్గొన్నారు. విద్య తో పాటు ప్రస్తుత సమాజంలో సామాజిక సేవ ముఖ్యమే అని, ఇలాంటి స్ఫూర్తి మిగిలిన విద్యార్థులో ఉండాలని కళాశాల చైర్మన్ డాక్టర్ రావి వెంకట్రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ నాగ భాస్కర్ , అకడమిక్ డైరెక్టర్ రోశయ్య కొనియాడారు.

జిల్లాస్థాయి బాలుర ఫుట్ బాల్ పోటీలకు ఎంపికలు

విశాలాంధ్ర- జంగారెడ్డిగూడెం: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా స్థాయిలో అండర్ - 14 ,17 జిల్లా స్థాయి బాలుర ఫుట్ బాల్ ఎంపికలు స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహిం చారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా స్థాయి లో 400 మంది విద్యార్థులు ఈ ఎంపికలో పాల్గొన్నారు. అండర్ 17 లో ఎంపికైన బాలుర జట్టు ఈనెల 10 ,11 ,12 తేదీలలో కడప జిల్లా లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని, అండర్ - 14 విభాగంలో ఎంపికైన బాలుర జట్టు జనవరి నెలలో జంగారెడ్డిగూడెం లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ డి.రాజేంద్రప్రసాద్ తెలియజేశారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, స్టాఫ్ సెక్రటరీ కట్టా శ్రీనివాస్, పశ్చిమగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ బి.జాన్సన్, నైజీరియా క్రీడాకారుడు లోకో,స్థానిక పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు అల్లా బక్షు, ఇతర పాఠశాలల నుంచి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు పఎస్. భాస్కర్, ఏ .వెంకటేశ్వరరావు,చిన్నాయగూడెం,ఎం.యన్. శ్రీనివాస్ కుమార్, ఎం ప్రసాద్, సత్య శ్రీనివాస్, గురుమూర్తి, సెలక్షన్ కమిటీగా వ్యవహరించారు.

జగనన్న పాల సేకరణకు ప్రణాళిక రూపొందించాలి

విశాలాంధ్ర - భీమవరం: జగనన్న పాలవెల్లువ కార్యక్రమం రెండో విడత ప్రారంభానికి సంబం ధించిన పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో జగనన్న పాలవెల్లువ కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రెండో విడతలో నరసాపురం, పాలకొల్లు, యలమంచిలి మండలాలలోని 25 గ్రామాలలో పాలు సేకరణ చేసేందుకు ప్రణాళిక రూపొందించాలన్నారు. పాల సేకరణ చేయడానికి రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయాలని అన్నారు. పాలు సేకరణ ఇంకా పెంచాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో డిఆర్‌డిఏ పిడి వేణుగోపాల్ , పశువర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మురళీకృష్ణ, డిసిఓఎం. రవికుమార్, డిపిఓ ఎం. నాగలత, మార్కెటింగ్ శాఖ అధికారులు,ల్యాండ్ సూపరింటెండెంట్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ శాఖల బలోపేతంతోనే పార్టీ అభివృద్ధి

- పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి
- వరదల సహాయాన్ని నేటికీ అందించని అసమర్థ ప్రభుత్వం
- రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి
- సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర - వేలేరుపాడు : గ్రామ శాఖలు బలోపేతంతోనే పార్టీ మరింత అభివృద్ధి చెందుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పేర్కొన్నారు. ఉదయ్ నగర్ గ్రామంలో బుధవారం సోడే నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఇప్పలగుంపు రామవరం, జీడి గింపు, ఉదయనగర్ శాఖల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ వెనుతిరగని పోరాటాలతో లక్షల కుటుంబాలకు అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి ఎన లేని కృషిచేసిందన్నారు. గ్రామస్థాయి నుండి పార్టీ అభివృద్ధి చెందాలంటే ఆయా గ్రామ శాఖల కార్యకర్తలు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని సూచించారు. ప్రజా సంఘాల నిర్మాణం, క్రమం తప్పని శాఖ సమావేశాల వలన ఆ గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం కృషి చేయవచ్చన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాలు ప్రజా శ్రేయస్సుకు ఏమాత్రం ఉపయోగపడేలా లేకపోగా ఇబ్బందులు కలగజేసేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాయ మాటలు, మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన ప్రభుత్వాలు పేదలకు తీరని అన్యాయం చేశాయన్నారు. ప్రజలు నమ్మకంతో గెలిపించుకున్న సర్పంచులు నేడు గ్రామాల్లో తిరగలేని పరిస్థితిని ప్రభుత్వం కలగచేసిందని దుయ్య బట్టారు. అనేక ఏళ్ళుగా ఆదివాసీలు సాగు చేసు కుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వెంటనే చర్యలు చేపట్టాలన్నారు.

వరద సహాయం అందించని అసమర్థ ప్రభుత్వం : వరుసగా నాలుగు సార్లు ఉగ్రరూపం దాల్చిన గోదావరి వరదల వలన సర్వం కోల్పోయి కట్టు బట్టలతో బయటపడిన వరద బాధితులకు నేటికీ సహాయం అందించలేని అసమర్థ ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులైన వరద బాధితులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ఇవ్వటంతో పాటు అన్ని వసతులతో పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు.

వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించండి : మండలంలోని అన్ని గ్రామా లలో పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 100 సంవత్సరాలకు చేరువవుతున్న ఘన చరిత్ర కలిగిన సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అదే స్థాయిలో నిర్వహించాలన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలోని రైతాంగానికి వ్యవసాయం తప్ప మరో ప్రత్యామ్నాయం లేక తప్పని పరిస్థితుల్లో అప్పులు చేసి పంటలు వేశారన్నారు. పంటలకు గిట్టు బాటు ధర కల్పించి ప్రభుత్వం వారిని అన్ని విధాల ఆదుకోవాలన్నారు. పోలవరం ముంపును సాకుగా చూపిస్తూ రైతులకు ప్రభుత్వం నుంచి అందించాల్సిన సహాయాన్ని దూరం చేయటం సరైన చర్య కాదన్నారు. ముంపు గ్రామాలను పునరావాస ప్రాంతాలు తరలించే వరకు రైతులకు ప్రభుత్వం నుంచి పూర్తి సహాయం అందించాలన్నారు. పునరావస ప్రాంతంలో కూడా ఉపాధి చూపించాలని ప్రభుత్వానికి సూచించారు. సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి మునీర్, ఏపీజీఎస్ జిల్లా కార్యదర్శి కారం దారయ్య, మండల కార్యదర్శి బాడిశ రాము, రామవరం పంచాయతీ సర్పంచ్ పిట్టా ప్రసాద్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఐతం సురేష్, పిట్టా వీరయ్య, మడివి కామయ్య, కురిమెళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల్లో స్వచ్ఛతను చేపట్టాలి

జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆదేశం

విశాలాంధ్ర - ఏలూరు : గ్రామాల స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ్ -2023 కు సంబంధించి గ్రామాల్లో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పంచాయతీ వనరుల కేంద్రంలో జిల్లాకు సంబంధించిన ఎంపిడివోలు, ఈవోపిఆర్డిలు, డేటా ఆపరేటర్లతో స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ్ జిల్లాస్థాయి శిక్షణా కార్యక్రమం జెడ్పీ సిఇఓ కె.ఆర్. రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ్ సంబంధించి ప్రణాళికను అధికారులు రూపొందించాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షణ ర్యాంకింగ్స్‌ను ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. జిల్లాలో మండలానికి 2 మోడల్ గ్రామాలు చొప్పున స్వచ్ఛ సర్వేక్షణ ఎంపిక చేసుకొని ఆగ్రామాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం 6 మాసాలు నిర్వహించడం జరుగుతుందని విడతల వారీగా జిల్లాలోని 56 గ్రామ పంచాయితీల్లో స్వచ్ఛ సర్వేక్షణ పూర్తిచేయాలని తెలిపారు. మండలానికి రెండు మోడల్ గ్రామాలుగా ఎంపిక చేసిన వాటిలో నూరుశాతం స్వచ్ఛత చేపట్టాలన్నారు. పారిశుధ్యం కార్యక్రమంలో స్కూలు విద్యార్థులను ఉపయోగించరాదన్నారు. మండల స్థాయి అధికారులు గ్రామాల్లో నిర్వహించే అభివృద్ధి, స్వచ్ఛ సర్వేక్షణకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ కె.ఆర్. రవికుమార్, డిపివో మల్లిఖార్జునరావు, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఇ ఎంవివి సత్యనారాయణ, ఎంపిడిఓలు, ఈవోపిఆర్డిలు, డేటా ఆపరేటర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేశ రక్షణలో సైనికుల సేవ వెలకట్టలేనిది

పతాక నిధికి విరాళం అందించిన కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర - ఏలూరు : దేశ రక్షణ కోసం అహర్నిశలు విశిష్టసేవలు అందిస్తున్న సాయుధ దళాల త్యాగనిరతిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లో సాయుధ దళాల పతాక దినోత్సవం 2022 లో భాగంగా జిల్లా సైనిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పతాక నిధికి విరాళాల సేకరణ కార్యక్రమాన్ని కలెక్టర్ వె .ప్రసన్న వెంకటేష్ ప్రారంభించి పతాక నిధికి విరాళం అందించారు. పతాక నిధి ఫ్లాగ్ ను ఎన్.సి.సి. విద్యార్థులు జిల్లా కలెక్టర్ కు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత సైనిక దళాలు దీక్షతో చూపిన దేశభక్తి, సాహసం, త్యాగాల పట్ల దేశం గర్విస్తుందన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలోను కూడా సైనికుల ధైర్య సాహసాలు, తెగువకు, జాతి యావత్తు గర్విస్తుందన్నారు. ప్రతి పౌరుడు సంఘీభావంగా పాల్గొని త్రిసాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి విరాళం అందించాలని కోరారు. జిల్లాలోని విద్యార్థులు, వ్యాపారవేత్తలు, ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, ప్రజల సహకారంతో గత ఏడాది అధిక నిధులు సేకరించి అగ్రస్థానంలో జిల్లా నిలిచిందన్నారు. అదే స్ఫూర్తి కొనసాగించి పతాక దినోత్సవ నిధికి స్వచ్ఛందంగా విరాళాలు ఇవ్వడం ద్వారా దేశసేవలో అమరులైన వారికి,గాయపడిన సైనికులకు, వారి కుటుంబాలకు మనమంతా కృతజ్ఞత చాటుదమన్నారు. మీరు అందించే విరాళాలను డైరెక్టర్, సైనిక వెల్ఫేర్, విజయవాడ పేరున, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఖాతా నెం.33881128795కు ఆన్ లైన్ ద్వారా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమాధికారి ప్రసాదరావు, సిబ్బంది నవాబ్ జాన్, శ్రీనివాసులరెడ్డి, బదేటి శ్రీనివాస్, సుధాకర్, ఎక్స్ సార్జెంట్, శ్రీధర్, సర్. సిఆర్.రెడ్డి కళాశాల ఎన్.సి.సి. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ఎస్టీయు ధర్నా



విశాలాంధ్ర -భీమవరం: ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ, విద్యా రంగం సమస్యలు పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ ఎస్టీయు శ్రేణులు బుధవారం కలెక్టరేట్ వద్ద ధర్నా, ఆందోళన కార్యక్రమాలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు బి.హెచ్.జవహర్ లాల్ రాజు మాట్లాడుతూ ఒకటో తేదీనే వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలను నమ్మించి గొంతు కోసిన ఘనత జగన్ సర్కారుదేనని ఆయన ఆక్రోశం వెలిబుచ్చారు.అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తానన్న పెద్ద మనిషి పత్తా లేకుండా పోయాడని వారు నిప్పులు చెరిగారు. పీఆర్సీ బకాయిలు ఎగ్గొట్టిన ఘనత జగన్ సర్కారుదేనని, రిటైరయ్యిన ఉద్యోగులకు ఇవ్వాల్సిన ప్రయోజనాలకు మంగళం పాడేస్తున్నారని నాయకులు దుయ్యబట్టారు. ప్రధాన కార్యదర్శి కె.వి.రామచంద్రరావు మాట్లాడుతూ డిఏ బకాయిలు పేరుకుపోతున్నాయి, పిఎఫ్, ఏపిజిఎల్ఐ రుణాలివ్వడంలేదని, ఆర్జిత సెలవులు, మెడికల్ క్లెయిమ్స్ పరిష్కరించడంలేదని, ఆఖరికి సిపిఎస్ ఉద్యోగుల ఆదాయపు పన్నులు లాగేసుకుని వారి ఖాతాలకు జమచేయడంలేదని ఇంతటి దౌర్భాగ్యపు ప్రభుత్వం గతంలో లేదని విమర్శించారు. అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని కోరుతుంటే మంత్రుల కమిటీలు, సబ్ కమిటీలు, రివ్యూ కమిటీలంటూ కాలం గడిపేస్తున్నారని ఉపాధ్యాయులు హక్కుల సాధనకై అరుణ పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ పి.ప్రశాంతికి అందచేశారు. ధర్నా లో రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రావు, మహిళా కార్యదర్శి కె.బాలాకుమారి, ఫైనాన్స్ సెక్రెటరీ వి.జనార్ధనరావు, పలు మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధికారుల హెచ్చరికలు బేఖాతరు

-మట్టిని తరలిస్తున్న మాఫియా ముఠా
-సబ్ కలెక్టర్ ఆగ్రహం
- అక్రమ రవాణా చేస్తున్న వారి వివరాలు సేకరించాలని ఆదేశాలు

విశాలాంధ్ర - లింగపాలెం : అక్రమంగా మట్టిని తవ్వేసి అమ్ముకుంటున్న మాఫియా ముఠా కొన్ని రోజులుగా రెచ్చి పోతున్నారు. కలరాయనగూడెం, భోగోలు సరిహద్దులలో ఉన్న గట్టును తవ్వేసి తరలిస్తున్నారు. ఈ మాఫియా ఆగడాలను సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్‌కు ఫిర్యాదు చేయటంతో బుధవారం ఈయన గట్టును తవ్వుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రాంతాన్ని చూసిన సబ్ కలెక్టర్ గట్టు తవ్వకాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల మండల పర్యటనకు వచ్చిన కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జేసీ అరుణ్‌బాబు, సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అక్రమంగా మట్టి తరలించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించినా ఈ హెచ్చరికలను బేఖాతరు చేసి తవ్వకాలు చేయటంపై సబ్ కలెక్టర్‌కు ఆగ్రహం కలిగించింది. మట్టిని తీసుకువెళ్ళే వాహనాలకు అంతరాయం లేకుండా రహదారి వేశారు. కలరాయనగూడెం సర్పంచ్ రవిబాబు తమ గ్రామంలో ఉన్న గట్టును తవ్వేస్తున్నారంటూ మండల స్థాయి అధికారులకు ఫిర్యాదులు చేసినా వీరు పట్టించుకోకపోవటం విమర్శలకు తావిస్తున్నది. మాకు ఓ పెద్ద నాయకుని అండ ఉందని, తమ జోలికి వస్తే మీ సంగతి తేలుస్తామని మాఫియా గ్యాంగ్ హెచ్చరించటంతో కింద స్థాయి ఉద్యోగులు అక్రమ మట్టి తవ్వకాలను ఆపే సాహసం చేయలేకపోతున్నారు. ఈ విషయాలను సబ్ కలెక్టర్‌కు ఉద్యోగులు, కొందరు వ్యక్తులు వివరించారు. దీనిపై స్పందించిన సబ్ కలెక్టర్ పికెట్ ఏర్పాటు చేయాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. మట్టి తవ్వుతున్న ప్రాంతానికి వచ్చిన పోలీసుతో పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించి డీఎస్పీ జోక్యం చేసుకొనేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. అక్రమంగా మట్టిని తవ్వి తరలించే వారి వివరాలను సేకరించి తనకు తెలియచేయాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. ఎటువంటి ప్రలోభాలకు లొంగినా రెవెన్యూ సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. మట్టి మాఫియా గ్యాంగ్ ఆగడాలను అరికడతానని, మట్టి తరలించకుండా చర్యలు తీసుకుంటానని సబ్ కలెక్టర్ తెలిపారు.

శ్రీగంధం చెట్లకు రక్షణ కల్పించండి

డీజీపీని కోరిన చెట్ల పెంపక సంఘ అధ్యక్షులు

విశాలాంధ్ర - లింగపాలెం : శ్రీగంధం(చందనం) ఎర్ర చందనం చెట్లకు రక్షణ కల్పించాలని కోరుతూ శ్రీగంధం చెట్ల పెంపకదారుల అసోసియేషన్ అధ్యక్షుడు గారపాటి పూర్ణచంద్రరావు డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డికి లేఖ రాశారు. ఈ లేఖలోని వివరాలను విలేకరులకు తెలిపారు. ఎంతో విలువ గల చెట్లను పెంచుతున్న పెంపకదారులు వీటిని న్యాయపరంగా విక్రయించటానికి వీలులేని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. వీటిని పెంచిన రైతులకు సక్రమంగా విక్రయించే వీలులేక ఆర్థికంగా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. వీటిని సజావుగా విక్రయిస్తే రైతులకు ఆర్థిక సంక్షోభం తొలగిపోవటమే కాకుండా ప్రభుత్వానికి పెద్ద మొత్తంలో ఆదాయం వస్తుందని అన్నారు. రైతులు పెంచిన ఈ చెట్లను స్మగ్లర్లు ఆధునిక యంత్రాలతో నరికి దొంగిలించుకు పోతున్నారని, వీటిపై పోలీసులకు ఫిర్యాదులు చేసినా చర్యలు లేవని ఆవేదనతో డీజీపీకి లేఖ ద్వారా తెలియచేయటం జరిగిందని అన్నారు. ఇటీవల ఏలూరు జిల్లాలోని ఆరుగురి రైతులకు చెందిన దాదాపు రూ. 50 లక్షలు విలువ చేసే 11 ఏళ్ళ నుంచి 30 ఏళ్ళు పెరిగిన 57 చెట్లను దొంగిలించారని తెలిపారు. వీటిని అధికారికంగా విక్రయిస్తే 18 శాతం జీఎస్టీ ప్రభుత్వానికి వెళ్తుందని అన్నారు. విజయరాయి, అక్కిరెడ్డిగూడెం, కొప్పులవారిగూడెం, మర్రిగూడెంలో ఈ చెట్లను దొంగిలించటం వల్ల ఎం.వెంకటేశ్వరరావు, ఇ.వెంకట సుబ్బారావు, ఇ.శ్రీహరిరావు, టి.వెంకటేశ్వరరావు, టి.మురళీకృష్ణ, జి.ప్రసాద్, తదితర రైతులు నష్టపోయినట్టు తెలిపారు. ఇటువంటి దొంగతనాలను అరికట్టాలని ఈయన డీజీపీని లేఖలో కోరారు. రైతులు పెంచిన ఈ చెట్లను సక్రమంగా విక్రయించే చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని అన్నారు. చెట్లను దొంగిలించిన వారిని పట్టుకుని ఇటువంటి దొంగతనాలు భవిష్యత్తులో జరగకుండా నిరోధించాలని డీజీపీని కోరారు.

రాజశేఖరరెడ్డి విగ్రహ ఏర్పాటుపై వివాదం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : కీ.శే. వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహ ఏర్పాటుపై మండలంలో సరిపల్లి గ్రామంలో వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. సరిపల్లి గ్రామంలో 5 సెంట్ల మేర రెవెన్యూ స్థలంలో గ్రామంలో అధికార పార్టీకి చెందిన ఒక నాయకుడు ప్రభుత్వ అధికారుల అనుమతి లేకుండా వైయస్సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో గ్రామంలో విభేదాలు తలెత్తాయి. కనీసం గ్రామ పంచాయతీ బోర్డు తీర్మానం కూడా లేకుండా నూతనంగా నిర్మిస్తున్న సచివాలయం ప్రక్కన వైయస్సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పంచాయతీ బోర్డు సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన తాడేపల్లి తాతాజీ ఏలూరు కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే స్పందనలో కొయ్యలగూడెం మండలం సరిపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 289లో 1- 48 సెంట్లు భూమి లో ఎటువంటి అనుమతి లేకుండా అనధికారికంగా విగ్రహాన్ని ఏర్పాటు చేశారని ఫిర్యాదు చేయడంతో విగ్రహం నిర్మించిన వారు అధికారుల నుండి ఏ విధమైన అనుమతులు పొందకుండా, పంచాయతీ నుండి ఎటువంటి తీర్మానం అనుమతులు లేకుండా విగ్రహం నిర్మించడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ, పంచాయతీ వారు ఆధ్వర్యంలో నిలిపివేశారు.

కాలపరిధి దాటిన పాల ప్యాకెట్లను సరఫరా చేస్తే జరిమానాతోపాటు జైలుశిక్ష

విశాలాంధ్ర -ఏలూరు : కాల పరిధిదాటిన పాల ప్యాకెట్లను వినియోగదారులకు సరఫరా చేస్తే డెయిరీ ఫారంతోపాటు స్థానికంగా పంపిణీ చేసే డిస్ట్రిబ్యూటర్స్ కూడా వినియోగదారుల చట్టం పరిధిలోకి వస్తారని ఏలూరు జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షులు డి. కోదండరామ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాలపరిధి దాటిన పాల ప్యాకెట్లను వినియోగదారులకు సరఫరా చేయడం జరుగుతుందని వినియోగదారుల ఫోరం దృష్టికి వచ్చిందన్నారు. పాలు విరిగినప్పటికీ పన్నీరుగా మారడం మనకు తెలిసిందే .అయినప్పటికీ ప్రస్తుతం విరిగిన పాలు పన్నీరుగా కాకుండా విషపదార్థంగా మారుతున్నట్లు కూడా ఫోరం దృష్టికి వచ్చిందన్నారు. ఇటువంటి నేరాలకు జరిమానాతోపాటు జైలు శిక్ష విధించబడుతుందని తెలియజేశారు. వినియోగదారులంతా ఈ విషయాన్ని గమనించి వినియోగదారుల ఫోరం దృష్టికి తీసుకువస్తే తగిన చర్యల తీసుకుంటామని తెలియజేసారు. ఈవిషయంలో ఫోన్ నెం. 08812-237670, 08812-237460 లో తమను సంప్రదించవచ్చ న్నారు.

ఎస్.బి.ఐ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలు ప్రారంభం

విశాలాంధ్ర - భీమవరం : జిల్లా కలెక్టరు కార్యాలయంలో ఎస్ బి ఐ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ లను జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి బుధవారం ప్రారంభించారు. జిల్లా కలెక్టరు కార్యాలయం లో మొదటి అంతస్తులో ఎస్‌బిఐ, యూనియన్ బ్యాంక్ నూతన బ్రాంచిలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి రెవెన్యూ అధికారి దాసి రాజు, ఎస్‌బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ కె.రంగరాజన్, రీజనల్ మేనేజర్ ఈ.వెంకటేశ్వరరావు, బ్రాంచ్ మేనేజర్ కాశీ విశ్వనాథం, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజీఎం / రీజనరల్ హెడ్ ఎం .ఎస్. రామారావు , డిప్యూటీ రీజనల్ హెడ్ టి. శ్రీరామ చంద్రమూర్తి, యల్ డి ఎం వెంకట రమణ, , బ్రాంచ్ మేనేజర్ రామిరెడ్డి, సందీప్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బీసీ నాయకులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-ఉంగుటూరు: పుంగునూరు నియోజకవర్గ బీసీ నాయకుల పై దాడులు చేయటం దారుణమని దాటి చేసిన వారిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఉంగుటూరు నియోజకవర్గ బీసీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఉంగుటూరు నియోజవర్గ జనసేన పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు.ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పచ్చమట్ల ధర్మరాజు జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి గంగుమోలు చినరత్తయ్య నియోజవర్గ బీసీ నాయకులు కొత్తపల్లి చంటి కుమ్మోజి వెంకట్ శ్రీను కొంచాడ రాంబాబ కోసూరి యువరాజు వీరాంజనేయులు శ్రీహరి దుర్గ బాబు ఆంజనేయులు దుర్గారావు కృష్ణ శ్రీనివాస్ ఉన్నారు.

స్పందన అర్జీ పరిశీలన

విశాలాంధ్ర-ముసునూరు: ముసునూరు మండలం ముసునూరు గ్రామానికి చెందిన నీలమ రాణి తమ తండ్రి నాటి నుండి సుమారు 50 సంవత్సరాల కాలం నుండి గుళ్లపూడి రెవెన్యూ గ్రామం పరిధిలో య.1-00 భూమి సాగు చేసు కుంటుంటే,వలసపల్లి గ్రామ రైతులు మీది వేరే గ్రామం నీవు ఇక్కడ భూమి ని సాగు చేయరాదంటూ సాగులో వున్న పంటను పాడు చేయడంతో,ఆమె ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో అర్జీ ఇచ్చింది. నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ముసునూరు రెవెన్యూ తహశీల్దార్ దాసరి సుధ,సీనియర్ అసిస్టెంట్ డివిబి చంద్రశేఖర్ గ్రామ రైతులతో పాటు ఆ ప్రక్క రైతులతో మాట్లాడి విచారణ చేపట్టారు. అనంతరం ముసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో మధ్యాహ్న భోజనం పథకంఎంపిడివో బి.ఏ సత్యనారాయణ, ఏఒ కూచిపూ డి సాయిరాముతో కలిసి పరిశీలించి,గ్రుడ్లు మంచిగా లేవని చెప్పడంతో,పాఠశాల సిబ్బంది,మధ్యాహ్న భోజనం సిబ్బంది మరల అలా జరగకుండా చూస్తామన్నారు.

పని తక్కువ బిల్లులు ఎక్కువ

విశాలాంధ్ర- జీలుగుమిల్లి: టేకు మొక్కల ప్లాంటేషన్ లో పనులు తక్కువ చేసి బిల్లు ఎక్కువ సూచించిన ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత సంవత్సరంలో జీలుగుమిల్లి ప్లాంటేషన్ లో 32.41 హెక్టార్లో టేకు మొక్కలు నాటడం జరిగింది. ఈ ఏడాది దర్భ గూడెం ప్లాంటేషన్ లో 17 హెక్టార్లు లో టేకు మొక్కలు నాటడం జరిగింది. అయితే నిబంధనల ప్రకారం వీటి సస్యరక్షణ కొరకు మొక్కల దగ్గర పళ్లెం వలే చుట్టూ 15 సెంటీమీటర్ల లోతు 40 సెంటీమీటర్లు వెడల్పు చేయాలి. మొక్కకు మొక్కకు మధ్యలో పిచ్చి మొక్కలు ఉండకుండా చూడడం, ఆ మొక్కలకు ఎరువులు తగు మోతాదులో వేయడం చేయాలి. డబల్ మొక్కలు ఉంటే అందులో ఒకటి తీసివేయాలి. ఈఎఫ్ డిసి అధికారులు వాటి సస్యరక్షణకు చర్యలు తీసుకోకపోగా నిబంధనలకు విరుద్ధంగా బిల్లులు ఎక్కువగా చూపించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వీటిని పరిశీలించడానికి ఎఫ్ డి సి డివిజనల్ మేనేజర్ సత్య కళ బుధవారం వచ్చారు. విలేకరులతో మాట్లాడుతూ అన్ని మొక్కలను చూడాలని లేదు, మొక్కల మధ్యలో పిచ్చి మొక్కలు తొలగింపు మాకు సంబంధం లేదని బదులిచ్చారు. దీనిపై ఎఫ్‌డిసి జనరల్ మేనేజర్ రేవతిని వివరణ కోరగా పరిశీలిస్తామని తెలిపారు.

రంగనాథరాజును కలిసిన షర్మిలరెడ్డి

విశాలాంధ్ర-పోడూరు: రాజమండ్రి రూడా చైర్మన్ మేడపాటి షర్మిల రెడ్డి ఆచంట నియోజకవర్గం పరిశీలకురాలుగా నియమితు రాలైన సందర్భంగా బుధవారం తూర్పుపాలెం క్యాంపు కార్యాలయం లో మాజీ మంత్రి, ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగ నాథరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమె రంగనాధరాజుకు పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాతో సత్కరించారు.

వైసీపీ ప్రభుత్వానికి అండగా నిలవండి

విశాలాంధ్ర- పోడూరు : కోట్లాది రూపాయలతో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి, ప్రజలంతా అండగా నిలవాలని మాజీ మంత్రి , ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథ రాజు కోరారు. మండలం లోని కవిటంలో బుధవారం 92వ రోజు గడపగడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొనన్నారు.అనంతరం జిల్లా పరిషత్ నిధుల నుండి రూ.20 లక్షల వ్యయం తో నిర్మించనున్న బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ , జడ్పిటిసి గుంటూరి పెద్దిరాజు ఎంపీపీ సబ్బితి సుమంగళి, వివిధ శాఖల అధికారులు గ్రామ నాయకులు వైసిపి అభిమానులు పాల్గొన్నారు.

పాసుపోర్టు పోయినది

కేతా వేణుగోపాల్, S/o రామన్న, D.No 2-42/1రు, తామర చెరువు గట్టు,పెన్నాడ అగ్రహారం(గ్రా), పాలకోడేరు (మం), ప॥గో॥జిల్లా.,

ది.29-11-2022వ తేదీన నా యొక్క ఒరిజినల్ పాసుపోర్టును కవరులో పెట్టుకుని జిరాక్స్ తీయు నిమిత్తం మా ఇంటి నుండి శృంగవృక్షం వెళ్తుండగా నా యొక్క ఒరిజినల్ పాసుపోర్టు నెం. **M9445480** పోయినది. మార్గం మధ్యలో ఎంత వెతికినా నా యొక్క ఒరిజినల్ పాసుపోర్టు కనిపించలేదు. దయచేసి నా యొక్క ఒరిజినల్ పాసుపోర్టు దొరికిన వారు క్రింద అడ్రసులో అందచేయగలరు.

కేతా వేణుగోపాల్, S/o రామన్న,
D.No 2-42/1రు, తామర చెరువు గట్టు,
పెన్నాడ అగ్రహారం(గ్రా),
పాలకోడేరు (మం), ప॥గో॥జిల్లా.,

ఉపాధిహామీ పనులు సోషల్ ఆడిట్

విశాలాంధ్ర-ముసునూరు: చనిపోయిన వ్యక్తి ఉపాధి హామీ పథకం పనిలో హాజరు వుండటంతో పాటు నేటికి కూడా డిమాండ్‌లో పేరు రావడం ముసునూరు మండల ఉపాధిహామీ పథకం సోషల్ ఆడిట్ ద్వారా వెలుగులోకి వచ్చింది. మండలకేంద్రమైన ముసునూరు ఉపాధిహామీ పథకం కార్యాలయం వద్ద మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం చట్టం ప్రకారం సామాజిక తనీఖీ ప్రజావేదిక కార్యక్రమం ఏలూరు జిల్లా డ్వామా పీడి డి.రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అధికారి పరవేక్షణ లోపం వల్ల చనిపోయిన వ్యక్తులు ఉపాధి పనిలోకి వచ్చినట్లు వేలి ముద్రలుండటం, ఒకే ఇంటిలో ఒకే రేషన్‌కార్డులో ఇద్దరికి వేరు,వేరు జాబ్ కార్డు వుండటం గమనర్హం. ఇలా గోప వరం గ్రామంలో జరగడంతో, ఫీల్డ్ అసిస్టెంటుతోపాటు ఉపాధి మెటును కుడా సస్పెండ్ చేశారు. మస్టరులో పని దినాలు తక్కు వగా,వుండటం ,వారి ఖాతాలో ఎక్కువ నగదు జమ చేయడం , కోన్ని గ్రామాల్లో పని ఒక చోట చూపి ,వేరే చోట పనిచేయించ దం,తక్కువ పని చూపి ఎక్కువ పని వున్నచోటకి మార్చి ఎక్కువ ఎస్టిమెట్ వేసినట్లు కాత్రేనిపాడు గ్రామంలో జరిగింది.. మరికొన్ని గ్రామాల్లో నిమ్మ,జామ,మామిడి మొక్కలు రికార్డులో వున్నట్లు చూపడం,ఫీల్డ్ (పొలంలో) మొక్కలు లేకపోవడం కూడా గ్రామాల్లో జరిగినట్లు సోషల్ ఆడిట్ అధికారులుప్రజావేదికలో వివరించారు. రికవరి విషయంలో రూ.2,34,575లు జమ చేయాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ రిసోర్సు పర్సన్ టి.వెంకటేశ్వరరావు,జిల్లా విజిలెన్సు అధికారి ఏ.వి.విజయలక్ష్మి, ఎంపిడిఒ బసవరాజు అచ్యుత సత్యనారాయణ, ఏపిఓ జయప్రసాదు,సిబ్బంది పాల్గొన్నారు.

'సైకో' పాలన పోయి 'సైకిల్' పాలన రావాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రాష్ట్రంలో 'సైకో' పాలన పోయి 'సైకిల్' పాలన రావాలని టీడీపీ రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి గంగిరెడ్ల మేఘలాదేవి పిలుపునిచ్చారు. 'టీడీపీ మహిళ నేతల ' ఆధ్వర్యంలో తలపెట్టిన 'మాటామంతి' కార్యక్రమం గోడ పత్రికను మేఘలదేవి ,టీడీపీ మహిళ విభాగం నేతలు, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగన్ పై మేఘల దేవి విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో జగన్ ను నమ్మి ఓటేసి మహిళా వర్గం మోసపోయిందని, జగన్ ధన దాహానికి మహిళల తాళిబొట్లు తెగుతున్నాయని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళ నేతలు చెరుకూరి రమ్య, కాకి లక్ష్మీ, లావణ్య, రొక్కం లక్ష్మీ, సావిత్రి, కుమారి , కరుణా, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తలసేమియా చిన్నారులకు రక్తమార్పిడి

విశాలాంధ్ర - ఏలూరు : ప్రభుత్వ బోధనాస్పత్రి ప్రాంగణంలో ఉన్న రెడ్ క్రాస్ తల సేమియా భవనంలో 8 మంది తలసేమియా చిన్నారులకు రక్తమార్పిడిని నిర్వహించినట్లు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి తెలిపారు. మధ్యాహ్నం తల సేమియా చిన్నారులతో పాటు వారి తల్లిదండ్రులకు 20 మందికి ఉచిత భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి బి.బెన్నీ, డాక్టర్ జి.చైతన్య కిరణ్, ఎన్. విజయ, స్టాఫ్ నర్సులు డి.గౌతమి, సిహెచ్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపురంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు

విశాలాంధ్ర - జీలుగుమిల్లి: నేటి సమాజంలో యువత మంచి మార్గంలో నడవడానికి క్రీస్తు బోధనలు మార్గదర్శకం కావాలని దర్భ గూడెం పంచాయతీ సర్పంచ్ సున్నం ఉషారాణి అన్నారు. మంగళవారం రాత్రి లక్ష్మీపురం గ్రామంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బైబిల్ మిషన్ ఆధ్వర్యంలో గుర్రాల థామస్ ఇంటి వద్ద ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి క్రైస్తవ గీతాలాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ బి. కృపారాజు, జీలుగుమిల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొంతు రామారావు, డి. లోకేష్, కేవన్ ప్రసాదు, సంఘస్తులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ కాళ్ల మండల కౌన్సిల్

విశాలాంధ్ర - కాళ్ళ: యూటీఎఫ్ కాళ్ళ మండల కౌన్సిల్ సమావేశం అధ్యక్షులు బి.ఆర్.ఎం. కోటేశ్వరస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి రాష్ట్ర కోశాధికారి బి.గోపిమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ పటిష్టతకు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసి సమస్యలు సాధించేది ఒక్క యూటీఫ్ మాత్రమేనన్నారు. పోరాటాల ద్వారా మాత్రమే మనం అనుకున్నది సాధించగలమని గోపిమూర్తి చెప్పారు. సి.పి. యస్ రద్దుకోసం యూ. టి.ఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందని గోపీమూర్తి అన్నారు.జిల్లా అధ్యక్షులు పి. యస్ విజయరామరాజు మాట్లాడుతూ సంఘం ఇచ్చే పిలుపునకు అందరూ స్పందించి హాజరై కోర్కెలు సాధించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో 50 మంది ఉపాధ్యాయులు పాల్గొనగా ఎన్నికల అధికారి సి. హెచ్. పట్టాభిరామయ్య కె. సాయిరాం ఆధ్వర్యంలో యూటీఎఫ్ కాళ్ళ మండల శాఖను ఎన్నుకున్నారు.

మండల ఆఫీస్ బేరర్స్ : గౌ.అధ్యక్షులు: కె.సత్యనారాయణ,అధ్యక్షులు: బి.రాజమౌళి కోటేశ్వర స్వామి, సహాధ్యక్షులు: పి. ప్రభుదాస్, మహిళా సహాధ్యక్షురాలు డి. కనకదుర్గ, ప్రధాన కార్యదర్శి: ఎం. శంకర్రావు, కోశాధికారి: వి.వి.ఆర్.కె.రవికుమార్ రాజు,

కార్యదర్శులు: కె. రామ్మూర్తి రాజు, కె. అశోక్, ఎం.సిహెచ్.సత్యబాబు,బి.కిషోర్, జి.కిషోర్ కుమార్, ఎం. శివాజీ, బి. అనూరాధ, పి. విష్ణుప్రసాద్, ఎస్. వి. అప్పలనాయుడు, ఆర్. వెంకన్నబాబు, ఆడిటర్ : కె. వి. అప్పలరాజు, అనంతరం మండలంలోని ప్రతీ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్‌సి-2022లో ప్రథమస్థానం పొందిన విద్యార్థినీ విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందించారు.



బీసీలకు ప్రభుత్వం మొండి చేయి :జయ మంగళ

విశాలాంధ్ర -కైకలూరు : విజయవాడలో వైసీపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న జయహో బీసీ కార్యక్రమాన్ని ఖండిస్తున్నామని మాజీ శాసనసభ్యులు కైకలూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి జయమంగళ వెంకటరమణ అన్నారు.మండలం లోని ఆటపాక గ్రామం లోని టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ బీసీ లకి చేసింది ఏమిటని నిలదీశారు. తమ ప్రభుత్వం హయాంలో బీసీ లకు కార్పొరేషన్ నిధులతో ఆదుకున్నామని ఆదరణ పథకముతో బీసీ లో వున్నా అనేక కులాల వారికీ కులవృత్తిల సామాగ్రిని అందించామని అన్నారు. సంక్రాంతికి పేద బీసీ కుటుంబం సంతోషంగా పండగ జరుపుకోవాలని సంక్రాంతి కానుక అందజేశామన్నారు. టిడిపి ప్రభుత్వం అంటే బీసీ ల ప్రభుత్వం అన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో ఏం లబ్ది చేకూర్చారు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు అండగా శాంతి వర్ధన

విశాలాంధ్ర - పెద్దాపురం : వీధి వ్యాపారులకు, తోపుడుబండ్ల వర్తకలకు శాంతి వర్ధనా స్వచ్ఛంద సేవా సంస్థ అండగా ఉంటుందని బెంగళూరుకు చెందిన కమ్యూనిటీ యాక్షన్ ప్రతినిధి, పార్టనర్ షిప్ ఎంగేజ్మెంట్ స్పెషలిస్ట్ ఎన్ రాంబాబు, సీఏసీ ప్రతినిధి, సోషల్ ప్రొటెక్షన్ లీడ్ పి భూపతి అన్నారు. మండలంలోని పులిమేరు శాంతి వర్ధనా ఆధ్వర్యంలో మంగళవారం పెద్దాపురం పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ భవనంలో మెప్మా సంయుక్తంగా నిర్వహించిన వీధి వ్యాపారులకు అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాకినాడ జిల్లా మెప్మా టిఈబిఐబి కె మోహన్ కుమార్, శాంతివర్ధన సంస్థ డైరెక్టర్ రాయవరపు వీరబాబు, పెద్దాపురం సీఎంఎం కె వెంకటలక్ష్మిలతో కలసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ సీఈవో పి. రఘువీర్ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహాయ సహకారాలతో పాటు, సిఏసి, శాంతి వర్ధన ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవా సంస్థలు అందిస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కోవిడ్ సమయంలో ఎంతమంది వీధి వ్యాపారులు పడిన ఇబ్బందులు దృష్ట్యా వారికి అందాల్సిన సహాయ చర్యల్లో భాగంగానే ఈ హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శాంతి వర్ధన సేవా సంస్థ ద్వారా వీధి వ్యాపారులు, తోపుడు బళ్ళు వర్తకులకు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిం చేందుకు సిఏసి ముందుంటుం దన్నారు. అనంతరం వారు హెల్ప్ డెస్కు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ తోపుడుబండ్ల వర్తక సంఘం అధ్యక్షుడు నాళం సింహాచలం, గౌరవ అధ్యక్షులు గండి మూర్తి, కార్యదర్శి బొడ్డు శ్రీనివాసరావు, కోశాధికారి బైలపూడి శ్రీనివాసరావు, సిద్ధి వినాయక తోపుడుబండ్ల వర్తక సంఘం అధ్యక్షులు పల్లా వెంకటేశులు, నాళం శివన్నారాయణ, సర్వసిద్ధి శ్రీను, గద్దం శ్రీను, మాలి రూపారాం ఆయా వర్తక సంఘాల ప్రతినిధులు, మెప్మా సిబ్బంది, చిరు వ్యాపారులు, శాంతి వర్ధన ఏఒ వేణు, బాబి, శివ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సాయం మరువలేనిది

విశాలాంధ్ర -చాట్రాయి: పేదోళ్లకు జగనన్న చేస్తున్న సాయం ఎన్నటికీ మరువలేనిదని వైసిపి చాట్రాయి మండల యువ నాయకులు చెలికాని శ్రీరామ్ కొనియాడారు. బుధవారం చాట్రాయి మండలం పోలవరం గ్రామంలో మృతి చెందిన ఉల్లాస శీను కుటుంబ సభ్యులకు వైఎస్ఆర్ బీమా పథకం కింద రూ.10వేలు నగదును అందజేశారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ దివ్యవాణి తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు అండగా టీడీపీ

విశాలాంధ్ర-ఆకివీడు: బీసీలకు అండగా ఉండేది టిడిపియేనని ఆకివీడు మాజీ ఏఎంసీ చైర్మన్, టిడిపి మండల అధ్యక్షుడు మోటపల్లి రామా వర ప్రసాద్ అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం బీసీలపై వ్యవహరిస్తున్న తీరుని ఖండిస్తూ ఆయన ఆధ్వర్యంలో బుధవారం స్థానిక టిడిపి కార్యాలయం వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నందమూరి తారకరామారావు నుండి ప్రస్తుతం చంద్రబాబు నాయుడు వరకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ బీసీలకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బొల్ల వెంకట్రావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు బొల్లా వీర శ్వేత, గంధ ఉమా, భూపతి రాజు తిమ్మరాజు, అజ్మల్, దూబ సురేష్, నౌకట్ల రామారావు, జన్ను గోపి, పమ్మ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ఇదేంకర్మ

విశాలాంధ్ర -భీమవరం: పశ్చిమగోదావరిజిల్లా తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో ఇదేంకర్మ కార్యక్రమాన్ని కలెక్టరేట్ వద్ద నిర్వహించి కలెక్టరు పి.ప్రశాంతికి వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంగర రామ్మోహనరావు, జిల్లా పార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కర్నేనేని గౌరునాయుడు, తాడేపల్లిగూడెం ఇన్చార్జి వలవల బాబ్జి, నరసాపురం ఇన్చార్జి పొత్తూరి రామాంజనేయరాజు, రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గొర్రెల శ్రీధర్, రాష్ట్ర కార్యదర్శి పిచ్చెట్టి బాబు, అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పాడ రవి, అంగన్వాడి డ్వాక్రా సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరుగాని నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఓటే వజ్రాయుధం

విశాలాంధ్ర -భీమవరం: ఓటే వజ్రాయుధమని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేయించుకోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. డీఎన్నార్ కళాశాలలో బుధవారం ఓటు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఓటుతో ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు నిర్మించవచ్చన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ జి.మోజెస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ వై.రవికుమార్, కళాశాల సెక్రెటరీ కరస్పాండెంట్ గాదిరాజు బాబు, ఎ.ఓ. పి.రామకృష్ణంరాజు, చెల్లబోయిన రంగారావు తదితరులు పాల్గొన్నారు.

పురుగుల నివారణపై అవగాహన

విశాలాంధ్ర - ఆత్రేయపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం అంకంపాలెం యూనిట్ పరిధిలో గల లొల్ల గ్రామంలో రైతులకు ఆకుమడులకు, పెరటి తోటలకు నీమాస్త్రం తయారు చేయించారు. ఎస్‌హెచ్‌జీ సభ్యులకు ఐసిపిఆర్ ఎస్ ఆధ్వర్యంలో నీమాస్త్రం తయారీ విధానాన్ని చూపించి నీమాస్త్రం పురుగులను నివారించడానికి ప్రాథమిక దశలలో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో మట్టా శ్రీకళ, పి విజయలక్ష్మి, భవాని, విజయ లక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా దత్తాత్రేయ జయంతి

విశాలాంధ్ర - మండపేట : దత్తాత్రేయ స్వామివారి జన్మదిన వేడుకలు మండపేటలో ఘనంగా జరిగాయి. బుధవారం తర్వాణీపేట సాయిబాబా ఆలయంలో ఆలయ వ్యవస్థాప కుడు కాసా నాగేశ్వరరావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆనంద్ దత్తాత్రేయునికి పంచామృత అభిషేకాలు, పూజలు నిర్వహించారు. దత్తాత్రేయ భగవానుడు మార్గశిర మాసంలో జన్మించారని ఆనంద్ భక్తులకు వివరించారు. హిందువుల ముఖ్యమైన పండుగలలో భగవానుడి జయంతి ఒకటి అన్నారు. స్వామి వారు మూడు తలలు, ఆరుచేతులతో విష్ణువు అవతారంగా కూడా పరిగణించ బడతాడన్నారు. ఈయనను మ్రొక్కిన వారికి ఆరోగ్యం ఐశ్వర్యం సిద్దిస్తిందన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గుండు తాతరాజు, కోన సత్యనారాయణ, పసుపులేటి వెంకట్రావు, ప్రసాద్, రాము, క్రిష్ణ , భక్తులు పాల్గొన్నారు.

వన్నెపూడిలో ఘనంగా దత్త జయంతి

విశాలాంధ్ర - గొల్లప్రోలు : గొల్లప్రోలు మండలం వన్నెపూడి గ్రామంలో దత్త జయంతి ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి దత్త స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ ధర్మ కర్తలు మొయిళ్ళ వీరరాఘవులు, కందా సత్యం బాబు పాల్గొన్నారు. గ్రామంలో ఉన్న 100 మంది స్వామి వారి మాల వేసి 45 రోజులు దీక్ష చేసి దత్త జయంతి నాడు దీక్ష విరమణ చేస్తారని అర్చకులు గోవర్ధనం గణేష్ ఆచార్యులు తెలియజేసారు. భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో దత్త స్వామిని దర్శించుకుని, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భారీ బాణా సంచా ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే వర్మ దత్త స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గొల్లప్రోలు ఎస్ఐ వినయ్ ప్రతాప్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

జి మామిడాడలో దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర - పెదపూడి : దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు సాగాలని ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. జి మామిడాడ గ్రామంలోని భవిత కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ గొల్లలమామిడాడ సూర్య సభ్యులు రాజారెడ్డి లయన్స్ క్లబ్ అధ్యక్షులు ద్వారంపూడి వెంకటరెడ్డి(చింతపండు) ఒకేసారి ఇద్దరు విద్యార్థులకు శిక్షణన్నిచే స్పీచ్ ట్రైనర్ను బహుకరిస్తామని హామీ ఇచ్చారు. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెంకట్రెడ్డి మెడల్స్, గిఫ్ట్స్ అందజేసారు. కర్రి తాతారెడ్డి రూ.3800ల విలువైన స్పైరల్ బైండింగ్ మిషన్ను అందజేసారు. తిబిరిశెట్టి వీరభద్ర రావు హైదరాబాదు వాస్తవ్యులు బొప్పన ఆదిలక్ష్మిలు రూ.8500ల విలువైన బీరువాను బహుకరింనారు. ఐడిఎస్ఎస్ టీచర్, ఫిజియోథెరపిస్ట్ అరుణ సౌజన్య రూ.3500ల విలువైన బోర్డులను అందించారు. పెదపూడి మండలం ఎంఆర్సి కంప్యూటర్ ఆపరేటర్ ప్రకాష్ విద్యార్థులకు స్నాక్స్, వాటర్ బాటిల్స్, డ్రింక్ బాటిల్స్, ఏర్పాటు చేసినారు. ఎస్ఐ పి వాసు 80మంది విద్యార్థిని విద్యార్థులకు భోజనాలను ఏర్పాటు చేయుట జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులును, దాతలను మరియు అతిథులను సన్మా నించుట జరిగింది. కార్యక్రమంలో మండల ఎంపీపీ కె తులసి శ్రీనివాస్, సర్పంచ్ మున్ని లైన్స్ క్లబ్ సభ్యులు వెంకట రెడ్డి, రాజారెడ్డి, మోహన్ రెడ్డి, జిల్లా సమగ్ర శిక్ష సహిత విద్యా సమన్వయకర్త చామంతి నాగేశ్వరరావు, ఏఎల్ఎస్సి హరికృష్ణ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక

విశాలాంధ్ర - ఆలమూరు : గ్రామాల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యంతో ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఎంపీడీవో కె. జాన్ లింకన్ అన్నారు. మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ఆమయ్న ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామాల అభివృద్ధి ప్రణాళిక శిక్షణ తరగతు బుధవారం రెండవరోజు కొనసాగింది. ఇందులో భాగంగా పలువురు సీనియర్ కార్యదర్శులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. పలువురు అధికారులు దీనిపై సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మురళి సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ పోచమ్మ, ఈవో పీఆర్డి రాజ్ కుమార్, ఏవో రాం స్వరూప్, డి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీ సీలు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

ఉండేశ్వరపురంలో జగనన్న ఇళ్లకు శంకుస్థాపన

విశాలాంధ్ర - సీతానగరం : ఉండేశ్వరపురం గ్రామంలో జగనన్న ఇళ్లకు శంకుస్థాపన చేశారని ఎంపిడివో కె. రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడివో రమేష్ మాట్లాడుతూ ఉండేశ్వరపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఇళ్ల స్థలాలు పంపిణీలో భాగంగా కొత్తగా 135 లబ్ధిదారులకు ఈ లేఅవుట్‌లో ఇళ్ల స్థలాలు పంపిణీ జరిగిందని, దీనిలో ఇంటి స్థలం పొందిన ఒక లబ్దిదారుడు బుదవారం మొట్టమొదటిగా శంకుస్థాపన నిర్వహించారని అలగే మిగిలిన లబ్దిదారులు కూడా తమ సొంత ఇంటి కళ నెరవేర్చి కోవాలని అని అన్నారు. ఈ కార్య క్రమంలో హౌసింగ్ ఏఈ రామారావు, కార్యదర్శి విఠల్, సచివాలయం సిబ్బంది, లబ్దదారుకు పాల్గొన్నారు.

విద్యతోనే లింగ వివక్షకు చెక్

విశాలాంధ్ర-వీరులపాడు: విద్యతోనే లింగ వివక్షకు స్వస్తి పలకవచ్చని, బాలికలు ఉన్నత చదువులపై దృష్టి సారిస్తే ఎలాంటి సవాల్నైనా ఎదుర్కొనవచ్చని ఎంపీపీ కోటేరు లక్ష్మి అన్నారు. వీరులపాడు మండల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ భవనంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో "లింగ వివక్షత" పై కిశోర బాలికల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల ఎంపీపీ కోటార్ లక్ష్మి మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలంటే చదువుపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు.అవిద్య, అనారోగ్యం, లింగ వివక్ష వంటి వాటిని అధిగమించి బాలికలు ముందుకు దూసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీ భార్గవి, అంగన్వాడి కార్యకర్తలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమల్లో అవినీతి ఉండకూడదు

రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ సీహెచ్ విజయప్రతాప్‌రెడ్డి

విశాలాంధ్ర - కరప : పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాలు, అమల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ అవినీతి అనేది ఉండకూడదని విజయ ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం ఫుడ్ కమిషన్ ఛైర్మన్ సీహెచ్ విజయప్రతాప్‌రెడ్డి, కమిషన్ సభ్యులు జె కృష్ణకిరణ్, పౌర సరఫరాలు, ఐసీడీఎస్, విద్య తదితర సమన్వయ శాఖల అధికారులతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. కరప మండలం, పెనుగుదురు గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని, మండల ప్రజా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కరపలోని నక్కా సూర్యనారాయణమూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వండుతున్న మధ్యాహ్న భోజనాలను, సరుకుల నాణ్యతను పరిశీలించి పాఠశాల విద్యార్థులకు ఫోర్టిఫైడ్ బియ్యం ప్రాధాన్యం, పోషక విలువలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. వేలంగిలోని రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఎంఎల్ఎస్ పాయింటును సందర్శించి బియ్యం బస్తాలు, కందిపప్పు నిల్వను పరిశీలించి హమాలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గురజానపల్లి గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ఫుడ్ కమిషన్ ఛైర్మన్ వెంట ఫుడ్ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ పి సురేష్, సివిల్ సప్లయ్స్ డీఎం డి పుష్పమణి, జిల్లా పౌరసరఫరాల అధికారి డి చాముండేశ్వరి, ఏఎస్‌వో టి ప్రసన్న లక్ష్మీదేవి, ఐసీడీఎస్ పీడీ కె ప్రవీణ, ఇన్‌ఛార్జ్ డీఈవో ఆర్‌జే దానియల్ రాజు, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ ఎస్‌డి సలీమ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా యునైటెడ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్

విశాలాంధ్ర - అంబాజీపేట : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అంబాజీపేటలో కల్వరి ప్రేయర్ హౌస్ నందు ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా, తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ జిల్లా మరియు అంబేద్కర్ కోనసీమ జిల్లా కలిపి యునైటెడ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్ బిషప్ జల్లి జార్జ్ పాపఫ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసు క్రీస్తు లోక రక్షకునిగా ఈ లోకానికి వచ్చిన కారణాలను తెలుపుతూ, ఆయన ఈ లోకానికి వెలుగై ఉన్నాడని, ఆయన పంచిన ప్రేమని పంచడమే క్రిస్మస్ అని వివరించారు. ప్రతి ఒక్కరు పదిమంది పేదలకు సహాయం చేసేటటువంటి గుణాన్ని అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం బిషప్స్ కౌన్సిల్లో ఉన్న కార్యవర్గమంతా క్యాండిల్స్ వెలిగించి కేక్‌ని కట్ చేసి క్రిస్మస్ సంబరాలు జరుపు కొన్నారు. ఈ సందర్భంగా బిషప్ జార్జ్ పాపఫ్ నూతనంగా నిర్మించిన సిపిహెచ్ ప్రేయర్ హౌస్‌ని ఎలమంచిలి ప్రవీణ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బిషప్ బాలరాజు, కార్యదర్శి బిషప్ వానాల డేవిడ్, బిషప్ మోజెస్, బిషప్ విక్టర్ పాల్, బిషప్ నవీన్ కుమార్, బిషప్ మోహన్ రావు, బిషప్ ప్రసాద్, బిషప్ ప్రభు కుమార్, అభిషేక్ విజయ్ కుమార్, బిషప్ రత్నరాజు, డాక్టర్ జల్లి విక్టర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. బిషప్ కౌన్సిల్ కార్యవర్గ సమావేశంలో పలు అంశాలపై చర్చించి పలు పాదనలు ఆమోదించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బరియల్ గ్రౌండ్స్ కొరకు, రెండవ పాస్టర్ల గౌరవ వేతనం గురించి ప్రభుత్వ రూల్స్ సడలించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని నిర్ణయించడం జరిగింది.

రైతుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న వాతావరణం

విశాలాంధ్ర -కూచిపూడి : వాతావరణంలో ఏర్పడిన మార్పుతో వరిపైరు కోత కోసినరైతుల గుండెల్లో రైళ్ళు పరిగెత్తాయి. ఈనెల 8,9 తారీకులలో తుఫాను ప్రభావంతో వర్షాలు కురుస్తాయంతో ఒకవైపు వాట్సాప్ లో, మరొకవైపు పత్రికలు, టీవీ ఛానల్లో సమాచారం రావడంతో బుధవారం రైతులు వరి కుప్పలు వేయించడానికి ఉరుకులు, పరుగులు పెట్టారు. దీనితో కూలి రేటు మామూలుకంటేరెండు రెట్లు పెరిగింది. ఎకరానికి వరి కోత రూ3.5 వేలుతో కోయించుకున్న రైతులు వాతావరణ మార్పుతో కట్టివేత, వరికుప్ప వేయటానికి ఎకరానికి?.7 నుంచి ?.8 వేల వరకు చెల్లించాల్సిన పరిస్థితి దాపురించింది. ఒకవేళ వర్షం పడితేపనల మీద తడిస్తే ధాన్యం దెబ్బతిని అమ్మకాలు జరగవేమోనని, ఒకవేళ అమ్మకుజరిగినా రేటు బాగా తగ్గిపోతుందనే భయంతో అధికరేటు చెల్లించి కుప్పలు వేసి ఊపిరి పీల్చుకున్నారు.

వీరజవాన్ల కుటుంబాలకు చేయూతనిచ్చేందుకే సాయుధ దళాల పతాక దినోత్సవం

విశాలాంధ్ర-మచిలీపట్నం: వీర జవాన్లకు వందనం సమర్పించటం, వారి కుటుంబాలకు చేయూతనివ్వటమే సాయుధ దళాల పతాక దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా అన్నారు. బుధవారం కలెక్టర్ బంగ్లాలో సాయుధ దళాల పతాక దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల సైనిక సంక్షేమ అధికారిణి సర్జన్ లెఫ్టినెంట్ కమాండర్ కళ్యాణ వీణ.కె(రిటైర్డ్) కలెక్టర్‌కు పతాక నిధి జెండాను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రంజిత్‌బాషా జిల్లాలోని సైనికులకు, మాజీ సైనికులకు, వారి కుటుంబ సభ్యులకు సాయుధ దళాల పతాక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత సైనిక దళాలు, మొక్కవోని దీక్షతో చూపిన దేశభక్తి, సాహసం, త్యాగాల పట్ల దేశం గర్విస్తుందన్నారు. పాకిస్థాన్, చైనా యుద్ధ సమయాల్లో, కార్గిల్ యుద్ధంలో ప్రకృతి వైపరీత్యాల సమయంలో సైనికుల ధైర్యసాహసాలు, తెగువకు జాతి యావత్తు గర్విస్తుందన్నారు. సాయుధ దళాల నిధికి ఆయన తన తొలి విరాళాన్ని అందచేశారు. సాయుధ దళాలు దేశరక్షణ కొరకు అహర్నిశలు చేస్తున్న కృషి, శత్రువుల బారి నుండి దేశాన్ని రక్షిస్తూ వారు చేసిన త్యాగాలు గుర్తు చేసుకుంటూ, వారి కుటుంబాలకు అందరూ అండగా నిలబడాల్సిన ముఖ్యమైన రోజన్నారు. ఎంతోమంది సైనికులు దేశ రక్షణలో తమ ప్రాణాలు తృణప్రాయంగా అర్పించారన్నారు. మనందరి రక్షణ కోసం ఎన్నో త్యాగాలు చేసిన సైనికుల కోసం ఈ పతాక నిధికి అధికారులు, ఉద్యోగులు, ప్రజలు విరివిగా విరాళాలు అందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం సభ్యులు, మచిలీపట్నం సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు గాదెల్లి వసంతరావు, ముఖ్య కార్యదర్శి శరత్‌బాబు, కార్యనిర్వహణ కార్యదర్శి ఎస్.వాల్టర్స్, వై.లక్ష్మణరావు, జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీసీ ద్రోహి జగన్మోహనరెడ్డి

విశాలాంధ్ర-మచిలీపట్నం: బిసి సబ్‌ప్లాన్ నిధులు రూ.34వేల కోట్లు దారి మళ్ళించిన బిసి ద్రోహి జగన్మోహనరెడ్డి అని కృష్ణాజిల్లా టిడిపి అధ్యక్షుడు కొనకళ్ళ నారాయణరావు ధ్వజమెత్తారు. కొనకళ్ళ నారాయణరావు ఆధ్వర్యంలో బుధవారం ఇదేం ఖర్మ బిసిలకు కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న బిసి వ్యతిరేక వైఖరి, బిసి అణచివేత చర్యలను ఖండిస్తూ కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం పాదయాత్రగా వెళ్ళి కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేసిన 100 సంక్షేమ పథకాలను రద్దు చేసి రూ.34వేల కోట్ల బిసి నిధులను జగన్మోహనరెడ్డి ప్రభుత్వం దారి మళ్ళించటం సిగ్గుచేటన్నారు. మూడున్నరేళ్ళ వైసిపి పరిపాలనలో బిసి సాధికారతను జగన్మోహనరెడ్డి మంటగలిపారన్నారు. ఆదరణ పథకం రద్దు చేశారని, స్థానిక సంస్థల్లో 10శాతం రిజర్వేషన్లు కోత వేసి సుమారు 16800 రాజ్యాంగబద్ధ పదవులను బిసిలకు దూరం చేశారన్నారు. రాష్ట్రంలో బిసిల అసైన్డ్‌భూములు 8వేల ఎకరాలు పైబడి బలవంతంగా స్వాధీనం చేసుకున్నారన్నారు. రాబోయే రోజుల్లో ఎపుడు ఎన్నికలు జరిగినా బిసిలు అందరు ఈ మోసపూరిత ప్రభుత్వాన్ని దింపడం ఖాయమన్నారు. కార్యక్రమంలో గన్నవరం, గుడివాడ, పామర్రు, పెడన, పెనమలూరు నియోజకవర్గ బాధ్యులు బచ్చుల అర్జునుడు, రావి వెంకటేశ్వరరావు, వర్ల కుమార్‌రాజా, కాగిత కృష్ణప్రసాద్, బోడె ప్రసాద్, మచిలీపట్నం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్, పి.వి.ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వృత్తిపరమైన ఒత్తిడి నివారణకు జర్నలిస్టులకు అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ : జర్నలిస్టులు వృత్తి పరంగా ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడి నివారణకు జర్నలిస్టులకు అవగాహన కల్పించేలా ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో విజయవాడ ప్రెస్ క్లబ్‌లో నేడు(గురువారం) సదస్సు నిర్వహిస్తున్నట్లు ఏపీ ప్రెస్ అకాడమీ సెక్రటరీ మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గం.కు జరగనున్న ఈ సదస్సులో "జర్నలిస్టులకు మానసిక ఒత్తిడిలు-పరిష్కార మార్గాలు" అనే అంశంపై మానసిక వైద్యులు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి జర్నలిస్టులకు సలహాలు-సూచనలందిస్తారు.

సభాధ్యక్షులుగా ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు,ముఖ్య అతిథిగా ఏపీ ప్రభుత్వ సలహాదారులు(కమ్యూనికేషన్స్) జీవీడీ కృష్ణమోహన్ పాల్గొంటారు.జర్నలిస్టుల వృత్తి పరమైన మానసిక ఒత్తిడిపై నిర్వహిస్తున్న ఈ సదస్సులో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులందరూ పాల్గొని ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ ఇండ్ల రామసుబ్బా రెడ్డి తో జర్నలిస్టులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు అన్నారు.